మహేశ్వరం
నియోజకవర్గం

ప్రజల మాట
ప్రగతి బాట

5

నమస్తే తెలంగాణ
గురువారం 16 నవంబర్ 2023

ntnews.com


బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారితో మంత్రి సబితాఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తదితరులు


మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మహేశ్వరం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

# యువతకు అండగా బీఆర్ఎస్

## యువజన సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

- దేశంలో ఏ పార్టీకి లేనంత యువ సైనికులు బీఆర్‌ఎస్‌కు ఉన్నారు
- మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు
- ప్రచారాన్ని హోరెత్తిస్తున్న శ్రేణులు
- ఇంటింటా పథకాల వివరణ.. ఓట్ల అభ్యర్థన
- అడుగడుగునా ప్రజల బ్రహ్మరథం

ఆర్కేపురం, నవంబర్ 15 : యువజన సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మహేశ్వరం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ ఫేజ్-1కు చెందిన బీజేపీ యువ మోర్చా నేతలు మంత్రి సబితాఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం యువత పక్షపాతి అని.. దేశంలో ఏ పార్టీకి లేనంత యువ సైనికుల శక్తి బీఆర్‌ఎస్ పార్టీకి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల జాతర ఉందని, ఇప్పటికే 1.60లక్షల ఉద్యోగాల భర్తీ చేసినట్లు తెలిపారు. మరో 70వేల భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో ఉందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ ప్రభుత్వం.. 9ఏండ్లలో 18కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా.. ఇప్పటివరకు ఇచ్చింది గుండు సున్నా అని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ లక్షలాది మంది ఉద్యోగులను రోడ్డుపాలు చేస్తుందని విమర్శించారు. నేడు దేశంలో 45 ఏండ్లలో లేనంత నిరుద్యోగం పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో 16 లక్షల ఖాళీలు ఉన్న భర్తీ చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగ భర్తీకి ప్రభుత్వం కృషి చేస్తుంటే బీజేపీ నాయకులు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. పేపర్ లీకుల్లో ఎవరి మనుషులు ఉన్నారో ప్రపంచం అంతా చూసిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే.. ప్రైవేట్ రంగంలో 24 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. నేడు తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి ఫలాలు రానున్న కాలంలో యువతకే దక్కుతాయన్నారు. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో మహేశ్వరం అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి గెలుపుకోసం కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీకి యువత అండగా నిలబడటం శుభ పరిణామం అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ మహిళా అధ్యక్షురాలు లిక్కి ఊర్మిళారెడ్డి, ఎం.ఏ.సాజీద్ తదితరులు ఉన్నారు.


మన్‌సాన్‌పల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్ తదితరులు


సరూర్‌నగర్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

### బీఆర్‌ఎస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి

మహేశ్వరం, నవంబర్ 15 : బీఆర్‌ఎస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. బుధవారం మహేశ్వరం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన 15 మంది నాయకులు, వార్డు సభ్యుడు వీరిబాబు ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు కల్లెం వంశీ, భరత్ నాయక్, శ్రీకాంత్ గౌడ్, హరీశ్, గనీ, హన్మంతు, మహేశ్, శ్రీకాంత్ పటేల్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనందం, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మినాజ్‌పటేల్, మునగపాటి నవీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డు కృష్ణ యాదవ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం

మహేశ్వరం, నవంబర్ 15: బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్ తెలిపారు. బుధవారం మన్‌సాన్‌పల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని గ్రామ సర్పంచ్ కంది అరుణ రమేశ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేసిన పనులను చూసి బీఆర్‌ఎస్ పార్టీని ఆదరించాలని ప్రజలను కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఉపాధ్యక్షుడు హనుమగల్ల చంద్రయ్య, ఉప సర్పంచ్ బురమోని నర్సింహ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజుయాదవ్, గ్రామ ఎన్నికల ఇన్‌చార్జి మునగ పాటి నవీన్, నాయకులు జాన్ రెడ్డి, మల్లారెడ్డి, ఆంజనేయులు గౌడ్, వార్డు సభ్యులు మహేశ్, అంజయ్య, మల్లేశ్, బాల్‌రాజ్ గౌడ్, పాండుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### సరూర్‌నగర్‌లో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

ఆర్కేపురం, నవంబర్ 15 : మహేశ్వరం నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి గెలుపు కాంక్షిస్తూ బుధవారం సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని జింకలబావి కాలనీ, డాక్టర్స్ కాలనీ, నార్త్ వికాస్‌నగర్, సాయికృష్ణ నగర్‌లో సరూర్‌నగర్ మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనితాదయాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ధర్పల్లి అశోక్, డివిజన్ అధ్యక్షుడు బోయిని మహేందర్‌యాదవ్, బీఆర్‌ఎస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్, యూత్‌వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో సబితాఇంద్రారెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లెల కృష్ణారెడ్డి, సుదర్శన్, రాఘువేంద్రగుప్తా, నాగమణి, సాతమ్మ, సుధామ, పందుల రాజు, రిషి, లోడి నర్సింహ, గౌని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### నేడు మండలంలో మంత్రి ప్రచారం..

మహేశ్వరం, నవంబర్ 15: నేడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మహేశ్వరం మండలానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రానున్నారని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం 7 గంటలకు నాగారం గ్రామంలో ప్రచారం మొదలై నందుపల్లి, తీగల కుంట, పడమటి తండా, ఏనుగుచెరువు తండా, నాగిరెడ్డిపల్లి, హబిబుల్లాగూడ, గొల్లూరు, అమీర్‌పేట్, చిన్న తూప్ర, పెద్దమ్మ తండా, నల్లచెరువు తండా మీదుగా మధ్యాహ్నం 3.30 గంటలకు మాణిక్యమ్మ గూడలో ముగుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

### మహేశ్వరం బరిలో 27 మంది అభ్యర్థులు

- ఐదుగురు ఉపసంహరణ.. రెండు తిరస్కరణ

మహేశ్వరం, నవంబర్ 15: అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుంచి 27 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని రిటర్నింగ్ అధికారి ఎస్.సూరజ్ కుమార్ తెలిపారు. మొత్తం 34 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా.. ఇద్దరి నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఐదుగురు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 27 మంది అభ్యర్థులు పోటీపడనున్నారని తెలిపారు.


తన జన్మదినం సందర్భంగా రాష్ట్ర మంత్రి కేటీఆర్‌ను కలిసి మొక్కను అందజేసి ఆశీర్వాదం తీసుకున్న రంగారెడ్డి జిల్లా టీఆర్‌ఎస్వీ అధ్యక్షుడు గుండుమల్ల పాండు గౌడ్. - ఎల్బీనగర్, నవంబర్ 15


లింగోజిగూడ డివిజన్‌లోని కామేశ్వర్‌రావు కాలనీలో బీఆర్‌ఎస్ నాయకుడు కందికంటి శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వీ పండుగ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, చిత్తలూరి వెంకటేశ్వర్లు, తిలక్‌రావు, యాకూబ్, జాఫర్, సర్వర్, మహ్మద్, ఖాజా, షబ్బీర్, పాషా, అప్సర్ ఆలీఖాన్‌తో పాటుగా పలువురు ముస్లిం మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.
- ఎల్బీనగర్, నవంబర్ 15